పత్రికాప్రకటన	కాకినాడ ఆగష్టు 05, 2019.

స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలు, ఫిర్యాదులు, వినతులు సకాలంలో పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జాయింట్ కలక్టరు జి.లక్ష్మీశ వివిధ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు కాకినాడ కలక్టరేట్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి 5312 అర్జీదారులు హాజరై జాయింట్ కలక్టరు జి.లక్ష్మీశ, జెసి-2 జి.రాజకుమారి, ట్రైనీ కలక్టరు ప్రతిభారాణి, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు, బిసి కార్పొరేషన్ ఇడి ఎస్‌విఎస్ సుబ్బలక్ష్మికి అందజేసారు. వచ్చిన అర్జీల్లో రెవిన్యూ 571, గృహాలకు 4వేలు, మీ సేవా ద్వారా రేషన్ కార్డులకు 30, ఇళ్ల స్థలాలకు 450, రూరల్ పెన్షన్లు 55, అర్బన్ ప్రాంత పెన్షన్లు 206 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జాయింట్ కలక్టరు లక్ష్మీశ మాట్లాడుతూ వచ్చిన ప్రతి అర్జీ, ఫిర్యాదును నిర్ణీత కాలంలో పరిష్కరించడం జరుగుతుందని పరిష్కారం కాని వాటికి గల కారణాలు అర్జీదారులకు తెలియజేయడం జరుగుతుందన్నారు.

రంగంపేట మండలం మర్రిపూడి గ్రామానికి చెందిన జిల్లా మినీ ఎత్తిపోతల సమాఖ్య అధ్యక్షుడు పుట్టాసోమన్న చౌదరి, కందుకూరి రాజు, మందపల్లి జార్జి తదితరులు మర్రిపూడి గ్రామంలోని 1060 ఎకరాలకు చాగల్నాడు ఎత్తిపోతల పథకం ద్వారా నీరు అందించాలని మర్రిపూడి గ్రామంతో సహా వివిధ గ్రామాలకు చాగల్నాడు ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించాలని, నీరు లేక ఈరోజు వరకు నాట్లు పడలేదని జెసికి ఫిర్యాదు చేయగా ఇరిగేషన్ ఎస్.ఇ ని పరిశీలించి సాగునీరు అందించుటకు తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ప్రత్తిపాడు మండలం, ధర్మవరం గ్రామానికి చెందిన కాపారపు చిన్ని పనులకు హైదరాబాదు వలస వెళ్లి రైలు ప్రమాదంలో కాలు, రెండు చేతులు పోగొట్టుకొని, వికలాంగుడను అయ్యానని, సదరమ్ సర్టిఫికెట్ జారీ చేసి వికలాంగ పెన్షన్ మంజూరు చేయాలని, అదే విధంగా ఎస్.సి కార్పొరేషన్ ద్వారా రుణం మంజూరు చేస్తే కిరణా వ్యాపారం చేసుకుంటానని జెసికి అర్జీని అందజేయగా డిఆర్ డిఏ పిడిని పించన్ మంజూరుకు చర్యలు చేపట్టాలని, ఎస్.సి కార్పొరేషన్ ఇ.డిని రుణం మంజూరుకు తగు చర్యలు చేపట్టాలని జెసి ఆదేశించారు.

రౌతులపూడి మండలం శృంగవరం గ్రామానికి చెందిన చింతల సింహచలం, ఎమ్మిలి నూకరాజు తదితర గ్రామస్తులు 1967 సం.లో ప్రభుత్వం ఎస్.సిలకు ఇండ్ల స్థలంలు మంజూరు చేసిందని, 2,3 కుటుంబాలు ఒకే ఇంటిలో నివశిస్తున్నామని, 167/1 168/1, 169/2 లో భూములు ఉన్నాయని వాటిని ఇళ్ల స్థలాలుగా మంజూరు చేయాలని జెసికి వినతిపత్రం అందజేయగా రౌతులపూడి తాహశిల్దారును విచారణ జరిపి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామానికి చెందిన తెంటుసూర్యావతి తన భర్త తనను విడిచి పెట్టి వేరే వివాహం చేసుకన్నాడని న్యాయం చేయాలని జెసికి ఫిర్యాదు చేయగా పోలీసులతో విచారణ జరిపించాలని మండల లీగల్ సర్వీసు అధికారికి తగు చర్యలు చేపట్టాలని జెసి ఆదేశించారు.

రౌతులపూడి మండలం ఎస్.అగ్రహారానికి చెందిన సిహెచ్.రమణ గ్రామదళితులు పై 9-5-19వ తేదీన యాదవులు దాడి చేసి కొట్టారని పాలు, మందులు, నిత్యావసరసరకులు అమ్మడం లేదని గ్రామ బహిష్కరణ చేసారని, 40 కుటుంబాల వారు ఏ విధమైన వనరులు లేక నిరాధారులుగా వున్నామని ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని జెసికి ఫిర్యాదు చేయగా పెద్దాపురం ఆర్‌డిఓ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి, ఎస్.సి కార్పొరేషన్ ఇడి ని విచారణ జరిపి తక్షణ చర్యలు చేపట్టాలని జెసి ఆదేశించారు.

సామర్లకోటకు చెందిన కొక్కిరి శ్రీనివాస్ ఫెరాలసిస్ వల్ల కాళ్లు, చేతులు చచ్చుబడిపోయి అనారోగ్యంతో బాధపడుతున్నానని ఎస్.సి కార్పొరేషన్ ద్వారా రుణం మంజూరు చేయాలని జెసి-2 రాజకుమారిని కోరగా ఎస్.సి కార్పొరేషన్ ఇ.డిని తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

బిక్కవోలు మండలం కాపవరం గ్రామానికి చెందిన డోకుబుర్ర చినసూరయ్య విభిన్న ప్రతిభావంతుడనని, ఉద్యోగం మంజూరు చేయాలని అర్జీని జెసి-2కి అందజేయగా వికాస పి.డి పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

మాకాసింహచలం కాకినాడ డైరీఫారంనకు చెందిన వాడనని సర్వే నెం.207/2లో 2 సెంట్ల భూమి ఇళ్ల స్థలంనకు పట్టా మంజూరు చేసారని, భూమి పోజిషన్ చూపించాలని జెసి-2కు ఫిర్యాదు చేయగా కాకినాడ అర్బన్ తాహశిల్దారను విచారణ జరిపి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)